రైతన్నపై పెద్ద మనసు

- విపత్కర పరిస్థితుల్లోనూ జగనన్న ఉదారత
- పారదర్శకంగా ఉచిత పంటల బీమా అమలు
- పైసా ఖర్చులేకుండా రైతులకు వర్తింపు
- హర్షం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు

టీడీపీ పాలనలో ఏటా కరువు మండలాల జాబితాలో రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లోని మండలాలు చేరేవి. నష్ట పరిహారానికి చాలా మంది నోచుకోలేదు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత కర్షకుడి కష్టాలు తొలగిపోయాయి. తన పాలనలో వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ విప్లవాత్మక మార్పులు తెచ్చారు. విత్తు నుంచి విపత్తుదాక వెన్నంటే నిలిచారు. రైతు బాగుంటేనే..రాష్ట్రం బాగుంటుందనే మాటను నమ్మి అచరణలో చూపారు. పంటల (ఈ–క్రాప్) నమోదు ఆధారితంగా పరిహారం చెల్లింపులోనూ పారదర్శకతకు పెద్దపీట వేశారు. గతంలో ఎన్నడూలేని విధంగా వేరుశనగ పంటకే కాకుండా మిర్చి, పత్తి, చీనీ, దానిమ్మ, టమాట, రాగి, జొన్న, మొక్కజొన్న లాంటి పంటలకు బీమా వర్తింపజేశారు.

– రాయదుర్గం:



▸▸ నియోజకవర్గంలోని ఓ టీడీపీ ఎంపీటీసీ రెండేళ్ల క్రితం మిర్చి పంట సాగుచేశాడు. అతివృష్టి, అనావృష్టితో పంట తుడిచి పెట్టుకుపోయింది. ఈ–క్రాప్ ఆధారంగా అతనికి పంటల బీమా ద్వారా రూ.10 లక్షలకు పైగా జగనన్న సాయం అందించారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారనేందుకు ఈ ఒక్క ఉదాహరణ చాలు. ఇలా అనేక మంది పార్టీలకతీతంగా లబ్ధి పొందిన వారిలో ఉన్నారు. అన్నదాతల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారు.

రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లోని 3,77,821 మంది రైతులకు రూ.540.81 కోట్లు పంటల బీమా ద్వారా లబ్ధి చేకూరింది. రాయదుర్గం నియోజకవర్గంలోని 2019 లో 26008 మంది రైతులకు రూ. 28.43 కోట్లు, 2020 లో 22,912 మంది రైతులకు రూ.30.33 కోట్లు, 2021 లో 36,267 మంది రైతులకు రూ.104.24 కోట్లు, 2022 లో 40,251 మంది రైతులకు రూ.36.24 కోట్లు జమ అయ్యింది. కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని 2019లో 30,009 మంది రైతులకు రూ. 37.13 కోట్లు, 2020 లో 36,694 మంది రైతులకు రూ.51.89 కోట్లు, 2021లో 49,195 మంది రైతులకు రూ.54.50 కోట్లు, 2022 లో 47,771 మంది రైతులకు రూ. 38.13 కోట్లు జమ అయ్యింది. ఉరవకొండ నియోజకవర్గంలోని 2019లో 33,414 మంది రైతులకు రూ.47.82 కోట్లు, 2020 లో 20,018 మంది రైతులకు రూ.11.6 కోట్లు, 2021లో 35,282 మంది రైతులకు రూ.99.74 కోట్లు జమ అయ్యింది.



2019 నుంచి 2022 వరకు బీమా పరిహారం ఇలా..

నియోజకవర్గం	లబ్ధిపొందిన రైతులు	2019- 2022 వరకు జమ అయిన మొత్తం (రూ.కోట్లలో)
రాయదుర్గం	1,25,438	రూ.200
కళ్యాణదుర్గం	1,63,669	రూ.181.65
ఉరవకొండ	88,714	రూ.159.16

ఆపత్కాలంలో ఆదుకున్నారు



అకాల వర్షానికి 2 ఎకరాల్లో మిర్చి, 8 ఎకరాల్లో వేరుశనగ పంట పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది. పెట్టుబడులు కూడా నెత్తినొచ్చాయి. ఆవేదనతో కుంగిపోతున్న సమయంలో జగనన్న విడుదల చేసిన పంటల బీమా పరిహారం రూ.2.20 లక్షల వరకు దక్కింది. ఆపత్కాలంలో అండగా నిలిచి ఆదుకున్న జగనన్నను ఊపిరి ఉన్నంత వరకూ మర్చిపోలేను.

– వాల్మీకి ఓబన్న రైతు, రంగచేడు

రూ.80 వేల పరిహారం దక్కింది



నాకున్న 4.50 ఎకరాల్లో రెండేళ్ల క్రితం పత్తి సాగు చేశాను. అతివృష్టి, అనావృష్టి కారాణాలతో పంట మొత్తం దెబ్బతినింది. దిగుబడి పూర్తిగా కోల్పోవాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో పంటల బీమా పథకం ద్వారా ప్రభుత్వం రూ.80 వేలు తన ఖాతాకు జమ చేసింది. మంచిచేసే ప్రభుత్వం పది కాలాల పాటు చల్లగా ఉండాలి.

– సిద్ధవీరప్ప, రైతు, భూపసముద్రం

క్లుప్తంగా

ప్రహరీ నిర్మించాలి



మున్సిపల్ చైర్‌పర్సన్‌కు విన్నవిస్తున్న దృశ్యం

రాయదుర్గంటౌన్: 17వ వార్డులోని వెంకటేశ్వర మాన్యంలో రాజీవ్‌గాంధీ ఉర్దూ స్కూల్ స్థలానికి ప్రహరీ నిర్మించాలని హెచ్ఎం వారీస్, తల్లిదండ్రుల కమిటీ సభ్యులు కోరారు. మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్పతో పాటు కౌన్సిలర్లకు విన్నవించారు. వైస్ చైర్మన్ వలిబాషా, కౌన్సిలర్లు షబ్బీర్, నజీర్, వార్డు ఇన్‌చార్జ్‌లు పొరాళ్ల శివకుమార్, గోల్డ్ ఇస్మాయిల్, బషీర్ అహ్మద్, నిజాముద్దీన్, గంగాధర్ పాల్గొన్నారు.

ప్రణాళికతోనే గ్రామాల అభివృద్ధి



మాట్లాడుతున్న జిల్లా రీసోర్స్ పర్సన్ సౌజన్య

కూడేరు: ముందస్తు ప్రణాళికతోనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని జిల్లా రీసోర్స్ పర్సన్ సౌజన్య పేర్కొన్నారు. మంగళవారం కూడేరు సచివాలయం–2లో ఈఓఆర్డీ లక్ష్మీనరసమ్మ ఆధ్వర్యంలో 2024–25 బడ్జెట్‌కి సంబంధించి పంచాయతీల అభివృద్ధి ప్రణాళిక తయారీపై పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ ఇచ్చారు.

ఓటరు జాబితాపై ఆందోళనొద్దు



మాట్లాడుతున్న ఆర్డీఓ డాక్టర్ రాణి సుస్మిత

కళ్యాణదుర్గం: ఓటరు జాబితాపై ఎవరికీ ఎలాంటి అపోహలొద్దని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆర్డీఓ డాక్టర్ రాణి సుస్మిత చెప్పారు. మంగళవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితాపై సమావేశం నిర్వహించారు. ఆర్డీఓ మాట్లాడుతూ ఆయా రాజకీయ పార్టీలు సూచించిన అభ్యంతరాలపై క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తామన్నారు. డబుల్ ఎంట్రీ, డోర్ నంబర్ లేని ఓటరు జాబితాలపై బీఎల్వోలతో పర్యవేక్షించామన్నారు. అభ్యంతరాలుంటే ఆయా పోలింగ్ స్టేషన్ల బీఎల్వోల సమక్షంలోనే పరిశీలించేలా ఆదేశాలిచ్చామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుభాకర్‌రావు, మున్సిపల్ కమిషనర్ నర్సిరెడ్డి, ఎన్నికల డీటీ వెంకటేశులు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

కూడేరు: మండలంలోని అంతరగంగ, ఇప్పేరు, పి.నాగిరెడ్డి పల్లి, కలగళ్ల, కడదరకుంట, చోళసముద్రం, జయపురం, కరుట్లపల్లి, పి.నారాయణపురం గ్రామాల్లో మండల అధికారులు మంగళవారం పర్యటించారు. త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గ్రామాల్లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత , హైస్కూళ్లలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ రత్నరాధిక, ఎంపీడీఓ ముస్తఫా కమల్ బాషా పరిశీలించారు. ఏఓ విజయ కుమార్, ఏఎస్ఐ రామానాయుడు, ఆర్ఐ ప్రసన్న కుమార్, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

బెళుగుప్ప: మండలంలోని పలు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఎంపీడీఓ సుబ్బరాజు, ఈఓఆర్డీ మాధవరెడ్డి మంగళవారం పరిశీలించారు. వెంకటాద్రిపల్లి, శీర్పి, విరుపాపల్లి, కోనాపురం, గంగవరం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన 208, 209, 210, 211, 216, 217, 218, 219 నంబర్ల పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు బాలాజీ, సుబ్బారెడ్డి, సంగప్ప, శ్రీవాణి, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

ఉదారంగా రుణాలు మంజూరు చేయండి



వజ్రకరూరులో ఏడీసీసీబీ ఉద్యోగులతో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ లిఖిత

వజ్రకరూరు: రైతులకు ఉదారంగా రుణాలు మంజూరు చేయాలని ఏడీసీసీబీ చైర్‌పర్సన్ ఎం.లిఖిత ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక ఏడీసీసీబ్యాంకు చైర్‌పర్సన్ ఎం.లిఖిత ఆకస్మికంగా తనిఖీ చేశారు. బ్యాంకులోని రికార్డులను పరిశీలించారు. అనంతరం బ్యాంకు సిబ్బందితో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఖాతా దారులు, వినియోగదారులకు బ్యాంకు సేవల గురించి వివరించాలన్నారు. రుణాల మంజూరుతోపాటు రికవరీపైనా దృష్టి పెట్టాలన్నారు. ఈక్రాప్ రుణాల రెన్యూవల్ ప్రక్రియను ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. బంగారుపై ఇచ్చే రుణాలపైనా అవగాహన కల్పించాలన్నారు. బ్యాంకును అభివృద్ధి పథంలో నడిపించడానికి సిబ్బంది కలిసి కట్టుగాపని చేయాలన్నారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ రాజేంద్రప్రసాద్, అసిస్టెంట్ మేనేజర్ గురురాఘవేంద్ర, క్యాషియర్ పద్మా, పీఏసీఎస్‌సీఈఓ సురేష్ కుమార్, క్లర్క్ సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.

జగనన్నను మరోమారు సీఎం చేసుకుందాం



మాట్లాడుతున్న సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి, చిత్రంలో విప్ కాపు, తదితరులు

- కణేకల్లు 'వైఎస్సార్ ఆసరా' సభలో మెట్టు గోవిందరెడ్డి

కణేకల్లు: మహిళ సంఘాల సభ్యుల రుణాలు తీరుస్తానని మాటిచ్చి, నాలుగు విడతల్లో మీ రుణాన్ని తీర్చి.. మీకు రుణవిముక్తి కల్పించిన జగనన్నను మరోమారు సీఎం చేసుకొని రుణం తీర్చుకోవాలని రాయదుర్గం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి మహిళలను కోరారు. మంగళవారం కణేకల్లులో సర్పంచు నిర్మల అధ్యక్షతన 'వైఎస్సార్ ఆసరా' కార్యక్రమం జరిగింది. మెట్టు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో వందశాతం హామీలను నెరవేర్చిన ఏకైక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. 2014 ఎన్నికల్లో మహిళ సంఘాల అప్పులన్నీ తీరుస్తానని హామీ ఇచ్చిన టీడీపీ అధినేత చంద్రబాబు అధికారంలోకొచ్చి అప్పులు తీర్చకుండా అక్కాచెల్లెమ్మలను మోసం చేశారన్నారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డి అక్కచెల్లెమ్మల రుణాలన్నీ తీర్చారన్నారు. ఒక్క రాయదుర్గం నియోజకవర్గంలో రూ.100 కోట్లు వైఎస్సార్ ఆసరా ద్వారా మాఫీ చేశారన్నారు. కణేకల్లు మండలానికి రూ. 22 కోట్లు ఇచ్చినట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం పరిధిని రూ.5లక్షల నుంచి రూ.25 లక్షల వరకు పెంచారన్నారు.

చంద్రబాబువి ఆచరణసాధ్యం కాని హామీలు..

చంద్రబాబు హామీలన్నీ ఆచరణసాధ్యం కానీ హామీలని, ఎవరూ నమ్మొద్దని మెట్టు గోవిందరెడ్డి అన్నారు. ఆయన పక్కా అవకాశవాది అని, ఎన్నికలు వస్తున్నాయని అలవిగాని హామీలతో మోసం చేయడానికి చూస్తున్నాడన్నారు. నవరత్నాల పథకాలతో అందరి జీవితాల్లో వెలుగులు నింపిన జగనన్నకు ప్రతి ఒక్కరూ అండగా ఉండి, ఆశీర్వదించాలన్నారు. రాయదుర్గం నియోజకవర్గాన్ని అన్ని రకాల అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే కాపు మాట్లాడుతూ రాయదుర్గానికి తానెంతో అభివృద్ధి చేశానని, ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. కార్యక్రమంలో రాయదుర్గం వైకేపీ కోఆర్డినేటర్ గంగాధర్, ఏపీఎం గోవిందప్ప, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, రాయదుర్గం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎన్నికల పరిశీలకులు పామిడి వీరాంజనేయులు, ఏడీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, జెడ్పీ సభ్యురాలు డి.పద్మావతి, ఎంపీపీ సంధ్య, వైస్ ఎంపీపీ లీలావతి, పీఏసీఎస్ చైర్మన్ పైనేటి తిమ్మప్ప చౌదరి, మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యులు పాటిల్ నాగిరెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్‌పర్సన్ ఉషారాణి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆలూరు చిక్కన్న, పట్టణ కన్వీనర్ టీ కేశవరెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ మారెంపల్లి మారెన్న, యర్రగుంట మాజీ సర్పంచు పాటిల్ చెన్నకేశవరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కోకుర్తి జయరామిరెడ్డి, మాధవరెడ్డి, పాటిల్ వెంకటరెడ్డి, మారెంపల్లి మారెన్న, హళ్లి నాగరాజు, వేమన తదితరులు పాల్గొన్నారు.

ఆసరా సభకు భారీ బందోబస్తు..

కణేకల్లులో 'వైఎస్సార్ ఆసరా' సభ భారీ పోలీసు బందోబస్తు నడుమ కొనసాగింది. గందరగోళంగా సభ జరిగే అవకాశముందని గ్రహించిన జిల్లా పోలీసు యంత్రాంగం ఇన్‌చార్జ్ డీఎస్పీ ప్రసాద్‌రెడ్డి తోపాటు సీఐలు జే ప్రసాద్‌బాబు, శ్రీనివాసులు, హరినాథ్, చంద్రశేఖర్, నాగరాజుతోపాటు 8 మంది ఎస్‌ఐలు, 120 మంది స్పెషల్‌పార్టీ పోలీసులను రంగంలో దింపారు.



సమావేశానికి హాజరైన అక్కాచెల్లెమ్మలు

అన్ని రంగాల్లో మహిళలకు పెద్దపీట





శెట్టూరులో వైఎస్సార్ ఆసరా మెగా చెక్కు అందిస్తున్న ఎంపీ తలారి రంగయ్య , శెట్టూరులో ఆసరా కార్యక్రమానికి మహిళా సంఘాల సభ్యులు

- 'వైఎస్సార్ ఆసరా' సభలో ఎంపీ రంగయ్య

శెట్టూరు: వైఎస్సార్‌సీపీ అధికారంలోకొచ్చిన తర్వాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని రంగాల్లోనూ మహిళలకు పెద్దపీట వేశారని ఎంపీ తలారి రంగయ్య అన్నారు. మంగళవారం మండల వైకేపీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నాల్గో విడత' వైఎస్సార్ ఆసరా ' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళ్యాణదుర్గం సమన్వయకర్త, ఎంపీ రంగయ్య హాజరయ్యారు. ఎంపీ మాట్లాడుతూ మహిళల సంక్షేమం కోసం ఎన్నోసార్లు సీఎం జగన్ బటన్ నొక్కారని, అయితే మహిళలు ఒక్కసారి బటన్ నొక్కే అవకాశం వచ్చిందన్నారు. అదే రాబోవు ఎన్నికల్లో మహిళలతోపాటు వారి కుటుంబ సభ్యులతో బటన్ నొక్కించి, వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, మరోమారు ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేయాలన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రావాలన్నారు. కళ్యాణదుర్గం నియోజవర్గానికే వైఎస్సార్ ఆసరా ద్వారా సుమారు రూ. 100 కోట్లను జగనన్న ఇచ్చారన్నారు. అనంతరం మహిళ సంఘాల సభ్యులకు రూ.4,15,82,000 మెగా చెక్కును ఎంపీ అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నరసింహమూర్తి, ఏరియా కోఆర్డినేటర్ రాధారాణి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, ఎంపీపీ లక్ష్మీదేవి, జెడ్పీటీసీ మంజునాథ, మాజీ మండల కన్వీనర్ సోమనాథ రెడ్డి, కన్వీనర్ శివన్న యాదవ్, జేసీఎస్ కన్వీనర్ తిమ్మరాజు, వైస్ ఎంపీపీలు చెవుల కిష్టప్ప, ముత్యాలు, సింగిల్ విండో మెంబర్ ఎర్రిస్వామి, ముఖ్యనాయకులు రామకృష్ణ, హరినాథరెడ్డి, బొమ్మజ్జి రమేష్, తిప్పేస్వామి, ఎమ్మెఎస్ రాయుడు, శ్యామ్ సుంద్ చౌదరి, సోమశేఖర్, అబ్దుల్ రజాక్, వీరాంజనేయులు, మంజునాథ రెడ్డి, మిద్దే సుధాకర్, రామాంజనేయులు, మహాబలి, సర్పంచులు సత్యనారాయణ రెడ్డి, గంగాధర్, ఈరన్న, వెంకటేశులు, ప్రకాష్, వన్నూరుస్వామి, గంగన్న, విరుపాక్షి, ఎంపీటీసీలు నరసింహులు, మల్లేష్, ప్రహ్లాద్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రూ.12 లక్షల సాయం

శెట్టూరు: మండలంలో మరుగుదొడ్ల నిర్మాణానికి ఎంపీ తలారి రంగయ్య ఆర్థిక సహాయం అందించారు. గ్రంథాలయానికి రూ. 6 లక్షలు, ఆలయానికి రూ.6 లక్షల చెక్కులను లైబ్రేరియన్ రజని, యాటకల్లు సర్పంచ్ ఈరన్నకు అందజేశారు. జెడ్పీటీసీ మంజునాథ, నాయకులు సోమనాథ రెడ్డి, పోస్ట్ రామకృష్ణ, తిప్పేస్వామి, ఎమ్మెఎస్ రాయుడు, బొమ్మజ్జి రమేష్, మిద్దే సుధాకర్, వీరాంజనేయులు, టైలర్ వన్నూరుస్వామి, మహబలి, రామాంజనేయులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కల్వర్టు నిర్మాణానికి ఎంపీ భూమి పూజ

శెట్టూరు: మండలంలోని బచ్చేహళ్లి, లింగదీర్లపల్లి ప్రధాన రోడ్డుకు ఉన్న కల్వర్టు నిర్మాణానికి మంగళవారం ఎంపీ తలారి రంగయ్య భూమి పూజ చేశారు. సర్పంచ్ ప్రకాష్, ఎంపీటీసీ నరసింహులు, అనంతరెడ్డి, రాజశేఖర్, లింగమయ్య, డీలర్ శివ పాల్గొన్నారు.

నేడు ఎంపీ తలారి రంగయ్య పర్యటన

కళ్యాణదుర్గం: అనంతపురం ఎంపీ తలారి రంగయ్య బుధవారం పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఉదయం 8.30 గంటలకు పింజిరి కొట్టాలలో వాల్మీకి మహర్షి విగ్రహావిష్కరణ, 9.30 గంటలకు శంకరప్పతోట కాలనీలో సుబ్రమణ్యం నూతన గృహ ప్రవేశానికి హాజరుకానున్నారు. మధ్యాహ్నం 1.30 గంటలకు కుందుర్పి వెంకటేశ్వర స్వామి రథోత్సవంలో పాల్గొననున్నారు.

కంబదూరు: మండల కేంద్రంలో అనంతపురం ఎంపీ, కళ్యాణదుర్గం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య బుధవారం పర్యటించనున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ బాలరాజు యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. సాయంత్రం 4 గంటలకు నూతిమడుగులో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం ఉంటుందన్నారు. మండలంలోని డ్వాక్రా సంఘాల మహిళాలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలన్నారు.

త్వరలో సామాజిక తనఖీ

కళ్యాణదుర్గం రూరల్: డివిజన్ పరిధిలోని టీ.వీరాపురం, కొండాపురం, గ్రామదట్ల, బోరంపల్లి గ్రామాల్లో జరిగిన వాటర్ షెడ్ పనులపై త్వరలో సామాజిక తనిఖీ నిర్వహించనున్నట్లు ఎస్ఆర్‌పీ వెంకటేష్ తెలిపారు. మంగళవారం స్థానిక వాటర్ షెడ్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఎస్ఆర్‌పీ మాట్లాడుతూ ఈ నెల 20న గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించిన అనంతరం ఫిబ్రవరి 2022 నుంచి జనవరి 2024 వరకు వాటర్‌షెడ్ పథకంలో జరిగిన పనులపై సామాజిక తనిఖీ ఉంటుందన్నారు. డీఆర్‌పీ రాజేష్, పీఓ శ్రీవిద్య, టీఓ శేషు, విశ్వ పాల్గొన్నారు.

'సురక్ష'తో పేద ప్రజలకు ఆరోగ్య భద్రత

కూడేరు: జగనన్న ఆరోగ్య సురక్షతో పేద ప్రజలకు ఆరోగ్య భద్రత అని వైద్యాధికారి లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం మండలం చోళసముద్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. జయపురం, చోళసముద్రం గ్రామాల నుంచి శిబిరానికి వైద్యం కోసం ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రమాదేవి, ఎంపీటీసీ సభ్యుడు నాగభూషణం, సూపర్ వైజర్ రవీంద్ర, ల్యాబ్ టెక్నీషియన్ వేణుగోపాల్, ఫార్మసిస్టు వేణుగోపాల్, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం : పేద ప్రజల కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారని వైద్యాధికారి రాజేష్‌కుమార్ అన్నారు. మంగళవారం ఎరడికెర గ్రామంలో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ అంజినమ్మ, డాక్టర్లు , రాధారాణీ, దామోదర్ రావు, అల్తాఫ్ ,పంచాయితీ కార్యదర్శి మురళి , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



కణేకల్లు మండలం మాల్యంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

కణేకల్లు: మండలంలోని మాల్యంలో మంగళవారం నిర్వహించిన 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. స్థానిక గ్రామ సచివాలయంలో నిర్వహించిన వైద్యశిబిరంలో 447 మందికి డాక్టర్లు చంద్రమనోహర్, వనిత, ఉమాదేవీ ఓపీ పరీక్షలు చేశారు. అఫ్తాల్మిక్ అసిస్టెంట్లు కంటి పరీక్షలు చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిమ్మప్ప, వైఎస్సార్‌సీపీ నాయకులు మర్రేగౌడ్, ఇమాంవలి పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సామాజిక న్యాయం

- రాయదుర్గం సమన్వయకర్త మెట్టు, ఏడీసీసీబీ చైర్‌పర్సన్ లిఖిత

రాయదుర్గం: బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకొని వదిలేసిన టీడీపీ అధినేత చంద్రబాబు.. చరిత్రలో బలహీన వర్గాల ద్రోహిగా నిలిచిపోతాడని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి, ఏడీసీసీ బ్యాంకు జిల్లా చైర్‌పర్సన్ లిఖిత, పార్టీ అబ్జర్వర్ పామిడి వీరాంజనేయులు, బీసీసెల్ రాష్ట్ర కార్యదర్శి ఎన్‌టీ సిద్దప్ప అన్నారు. మంగళవారం కణేకల్లు మండల కేంద్రంలోని పార్టీ నాయకుడు మారెన్న స్వగృహంలో వారు విలేకరులతో మాట్లాడారు. టీడీపీ హయాంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను దగా చేశారని మండిపడ్డారు.

కాలవవి కపట రాజకీయం..

మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులువి కపట రాజకీయాలని మెట్టు, లిఖిత, పామిడి వీరా, ఎన్‌టీ సిద్దప్ప విమర్శించారు. టీడీపీ హయాంలో కాలవ, బీకేలు మినహా ఒక్క బీసీ నైనా ఎదగనిచ్చారా..? అని నిలదీశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో ఉమ్మడి జిల్లాల్లో మంత్రి, ఇద్దరు ఎంపీలు, జెడ్పీ చైర్మన్, ఎనిమిదికి పైగా మున్సిపల్ చైర్మన్లు, ఏడీసీసీ చైర్‌పర్సన్ ఇలా పదవులన్నీ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకే దక్కాయన్నారు. 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ స్థానాల్లోనూ ఎక్కువ శాతం పేద వర్గాలకు చెందిన వారే ఎమ్మెల్యేలు, ఎంపీలు ఉన్నారన్నారు. ఇది చూశాక కూడా జయహో బీసీ అంటూ సదస్సులు నిర్వహించడం సిగ్గు అనిపించడం లేదా అని ప్రశ్నించారు. టీడీపీ, బీజేపీ పొత్తుతో ఏర్పడిన ప్రభుత్వంలో మంత్రిగా కాలవ శ్రీనివాసులు వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే విషయంపై ఎందుకు పోరాటం చేయలేదో చెప్పాలన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే విషయంపై సీఎం జగన్ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపారన్నారు. కేవలం ప్రజల్లో ఉనికి చాటుకునేందుకే నిత్యం ఏదో ఓ చోట టీడీపీలో చేరుతున్నట్లు డ్రామాకు తెరలేపారని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు బీసీ నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి, చిత్రంలో బీసీ నాయకులు

సంక్షిప్త సమాచారం

15లోపు పంటల నమోదు చేయించుకోవాలి

బొమ్మనహాళ్: రబీ సీజన్‌లో పంటలను సాగు చేసిన రైతులు ఈనెల 15లోపు పంటల నమోదు, ఈ కేవైసీ చేయించుకోవాలని బొమ్మనహాళ్ ఏఓ సాయికుమార్ మంగళవారం తెలిపారు. మండల వ్యాప్తంగా 1970 మంది రైతులు 6,933 ఎకరాల్లో రబీ సీజన్‌లో పంటలను సాగు చేశారన్నారు. ఇప్పటి వరకు 1,867 మంది రైతులు 6,558 ఎకరాల్లో పంటల నమోదు చేయించుకున్నారన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు, మందులు, విత్తనాలు ఆర్‌బీకేల్లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ–కేవైసీ చేయించుకోని 103 మంది రైతులు వెంటనే చేయించుకోవాలన్నారు.

నేడు ఆలయ అభివృద్ధి పనులకు భూమిపూజ

రాయదుర్గంటౌన్: పట్టణంలోని కోటలో వెలసిన ప్రసన్న వేంకటరమణస్వామి ఆలయ అభివృద్ధి పనులకు రూ.4.10 కోట్లతో బుధవారం భూమి పూజ ఉదయం 10.30 గంటలకు జరుగుతుందని ఈఓ నరసింహారెడ్డి తెలిపారు. రూ.2.60 కోట్లు టీటీడీ నిధులు, మరో రూ.1.50 కోట్లు దేవదాయశాఖ నిధులతో ఆలయానికి ప్రహరీ, పుష్కరిణి అభివృద్ధి పనులు జరగనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, ఆలయ పాలక మండలి సభ్యులు పాల్గొంటారన్నారు.

ఐదుగురు జూదరుల అరెస్ట్

బ్రహ్మసముద్రం : మండలంలోని తీటకల్లు గ్రామ శివారులో ఐదుగురు జూదరులను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ పరశురాముడు మంగళవారం తెలిపారు. వారి నుంచి రూ. 5,930 నగదు స్వాధీనం చేసుకున్నారు.

సేవాఘడ్‌కు మాలధారుల పాదయాత్ర

వజ్రకరూరు: వెంకటాంపల్లిపెద్ద తండా (రూపానాయక్‌తండా) నుంచి సేవాఘడ్‌కు ఇరుముడితో మాలధారులు బయల్దేరి వెళ్లారు. గ్రామంలోని సంత్‌సేవాలాల్ మహరాజ్ ఆల యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఇరుముడులతో సేవాలాల్ మాలధారులు పాదయాత్రగా సేవాఘడ్‌కు భయలు దేరి వెళ్లారు. పాదయాత్రగా మాలధారులు వెంకటాంపల్లి పెద్దతండా నుంచి వజ్రకరూరు, నాగసముద్రం, గుర్బాడు గ్రామాల మీదుగా సేవా ఘడ్‌కు చేరుకుంటారన్నారు. కార్యక్రమంలో ఆలయ పూజారి భీమానాయక్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

వ్యాధులపై అవగాహన కల్పించండి

ఉరవకొండ: కీటక జనిత వ్యాధులపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని రాకెట్ల పీహెచ్‌సీ వైద్యాధికారి వెంకటేష్‌నాయక్ తెలిపారు. మంగళవారం పీహెచ్‌సీలో దోమ కాటుతో వచ్చే డెంగీ, మలేరియా, చికెన్‌గున్యాపై మలేరియా సబ్ యూనిట్ అధికారి కోదండరామిరెడ్డితో కలిసి డాక్టర్ వెంకటేష్ నాయక్ అవగాహన కల్పించారు. సీహెచ్‌ఓ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ షఫీ, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

బొమ్మనహాళ్: కర్ణాటక రాష్ట్రం నుంచి మద్యం ప్యాకెట్లు తరలిస్తున్న గోవిందవాడకు చెందిన బోయ రామదాసును అరెస్ట్ చేసినట్లుఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. అతని నుంచి 42 (90 ఎంఎల్) కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నామన్నారు.

భోగేశ్వరాలయంలో మాఘమాస పూజలు

వజ్రకరూరు: స్థానిక భోగేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం మాఘశుద్ధ చవితిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జరుట్లరాంపురంలోని జరుట్లరామలింగేశ్వరస్వామికి పూజలు చేశారు.

20న సామాజిక తనిఖీ

రాయదుర్గం రూరల్: జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో డబ్ల్యూడీసీ–పీఎంకేఎస్‌వై పథకం ద్వారా కొండాపురం ప్రాజెక్ట్ పరిధిలో 2022 ఫిబ్రవరి నుంచి 2024 జనవరి 31 వరకు చేపట్టిన పనులపై ఈనెల 20న సామాజిక తనిఖీ చేపట్టనున్నట్లు పీఓ శ్రీవిద్య తెలిపారు. ఉదయం 11 గంటలకు గ్రామదట్ల పంచాయతీ కార్యాలయం, 12 గంటలకు టి.వీరాపురం సచివాలయం, మధ్యాహ్నం 3 గంటలకు డి.కొండాపురం సచివాలయంలో సామాజిక తనిఖీలు ఉంటాయన్నారు.

నేడు వైఎస్సార్ ఆసరా కార్యక్రమం

గుమ్మఘట్ట: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో వైఎస్సార్ ఆసరా కార్యక్రమం బుధవారం జరుగుతుందని వైకేపీ ఏసీ గంగాధర, ఏపీఎం కళానాయక్ ఓ ప్రకటనలో తెలిపారు.

నాణ్యమైన భోజనం అందించాలి

బ్రహ్మసముద్రం : పేద విద్యార్థులకు రుచి శుచితో కూడిన నాణ్యమైన ఆహారం అందించాలని జెడ్పీటీసీ ప్రభావతి అన్నారు. మంగళవారం బ్రహ్మసముద్రం మండల కేంద్రంలోని కేజీబీవీని తనిఖీ చేశారు. ఆమె పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న వసతులపై ఆరా తీశారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ మిషన్‌ను వినియోగించకుండా మూలన పడేయడంతో ఆమె మండిపడ్డారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు.

ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల నూతన కార్యవర్గం ఎంపిక

కళ్యాణదుర్గం రూరల్: కళ్యాణదుర్గం తాలుకా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమాఖ్య సమావేశం జ్యోతిర్మయి కళాశాలలో మంగళవారం నిర్వహించారు. కళ్యాణదుర్గం తాలుకా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల నూతన అధ్యక్షుడిగా మీనుగ రాజగోపాల్, ప్రధాన కార్యదర్శిగా రవికుమార్‌ను ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా ప్రేమానంద్, చిత్తప్ప, గౌరవ సలహాదారులుగా బద్దేనాయక్, ఆనంద్ భాస్కర్, కోశాధికారిగా రాజన్నను ఎన్నుకున్నారు.

వృద్ధురాలిపై దుండగుల దాడి

బ్రహ్మసముద్రం : ముప్పలకుంటలో ఓ వృద్ధురాలిపై దుండగులు దాడి చేశారు. గ్రామానికి చెందిన వృద్ధురాలు పశువుల తిమ్మక్క సోమవారం రాత్రి తన ఇంట్లో నిద్రిస్తుండగా అర్ధరాత్రి వేళ దుండగులు ఇంట్లోకి చొరబడేందుకు ప్రయత్నించారు. అలికిడికి లేచి కేకలు వేసిన వృద్ధురాలిపై దుండగులు దాడిచేసి గాయపరిచారు. కుటుంబ సభ్యులు, ఇరుగుపొరుగు వారు వచ్చేలోపు దుండగులు పరారయ్యారు.